# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి
- ఇంటర్మీడియట్ పరీక్ష రాయడానికి వెళుతుండగా ఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు

7లో..





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శుక్రవారం 13, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10







## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో..
# ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

- కొత్తగా ఎన్నికైన సర్పంచులంతా
- గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

రాజేంద్రనగర్, మార్చి 12 (ప్రజా జ్యోతి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం లోని వర్ధమాన ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా సర్పంచులు గా ఎన్నికైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఐడి కార్డులను, 99 రోజుల ప్రణాళిక బుక్స్ అందజేయడం జరిగింది.అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని 10 ప్రధాన అంశాలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మీరంతా మీ సమయాన్ని వృధా చేయకుండా గ్రామాభివృద్ధికి సమయాన్ని వెచ్చించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- హాస్పిటల్‌ను వ్యాపారంలా కాకుండా పేద ప్రజలకు సేవ చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
- శంషాబాద్‌లో లిమ్స్ న్యూరో డ ఆడియో హాస్పిటల్ ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్



## 99 రోజుల యాక్షన్ ప్లాన్
# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- ఉప్పల్ హబ్సిగూడ రామాంతపూర్ ప్రాంతంలో కమిషనర్ ఎం ఎం సి విస్తృత క్షేత్రస్థాయి పర్యటన

ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ క్రిష్ణ రెడ్డి ఉప్పల్ హబ్సిగూడ రామాంతపూర్ పరిధిలో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ (7వ) రోజు భవన నిర్మాణ కూల్చివేతల వ్యర్థాలను తొలగించాలని



# ముస్లిం సోదర సోదరీమణులకు బట్టల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,మార్చ్ 12 (ప్రజాజ్యోతి):**రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్, నవభారత్ నగర్ కాలనీలలో జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దట్టైవ ప్రార్ధనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక , పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని,వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు. అని,రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక,అందరూ కల్సి ఉండాలని ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని, ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం,పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి,సోదరభావం,సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు,అబ్దుల్ రహమాన్,ఆఫ్రోజ్, అంకారావు,సాదిక్,సత్యం గుప్తా,హరిక్రిష్ణ మరియు కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




# సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత ప్రమాదాల ప్రచారం



**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి):**సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా ప్రచారం భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ఓపెన్ రోడ్ సేఫ్టీ షార్ట్ ఫిల్మ్/రీల్స్ మేకింగ్ పోటీను నిర్వహించనున్నారు. ఈ పోటీలో ఆసక్తి గల ఫిల్మ్ మేకర్లు, డైరెక్టర్లు,సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు, సృజనాత్మక వ్యక్తులు, విద్యార్థులు,సాధారణ ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతపై తమ ఆలోచనలను షార్ట్ ఫిల్మ్ లేదా రీల్స్ రూపంలో తెలియజేయవచ్చు. పాల్గొనేవారు తయారు చేసే వీడియోల వ్యవధి 30 సెకన్ల నుంచి 90 సెకన్ల మధ్య మాత్రమే ఉండాలి,ఎట్టి పరిస్థితుల్లోనూ 90 సెకన్లను మించకూడదు. నిర్ణయించిన సమయ పరిమితిని మించిన వీడియోలు పోటీలో పరిగణించబడవు. పాల్గొనేవారు రాంగ్ సైడ్ డ్రైవింగ్, ప్రమాదకరమైన డ్రైవింగ్, లేన్ డిసిప్లిన్, ఓవర్‌టేకింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, అతివేగంగా వాహనం నడపడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ వంటి రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలపై షార్ట్ ఫిల్మ్/రీల్స్ రూపొందించవచ్చు. పాల్గొనేవారికి సూచనార్థం గత రెండు సంవత్సరాల ప్రమాదాల డేటా మరియు వర్గాల వారీగా ప్రమాద గణాంకాలు అందించబడతాయి. షార్ట్ ఫిల్మ్/రీల్స్ సమర్పణకు చివరి తేదీ 31-03-2026. పోటీలో వచ్చిన ఎంట్రీలను సృజనాత్మకత, విషయ నాణ్యత, సమాచార ప్రాముఖ్యత, వీడియో నాణ్యత,విజువల్ ఎఫెక్ట్స్ (సౌండ్ మొదలైనవి) ఆధారంగా జ్యూరీ ఎంపిక చేస్తుంది. ఈ పోటీలో ఉత్తమంగా ఎంపికైన 1వ, 2వ, 3వ స్థానాలకు నగదు బహుమతులు ప్రదానం చేయబడతాయి. పాల్గొన్న అందరికీ అభినందన పత్రాలు ఇవ్వబడతాయి,అర్హత కలిగిన ఎంట్రీలకు సాంత్వన బహుమతులు కూడా ప్రదానం చేయబడతాయి. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ప్రజలు చురుకుగా పాల్గొని సమాజానికి సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు.

# ఇస్రాయెల్,అమెరికా,ఇరాన్ దేశాల మధ్య వార్ కు వ్యతిరేకంగా శాంతి ర్యాలీ

## - మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ స్కూల్ విద్యార్థులు,వివిధ పార్టీల నాయకులు, ఉప్పల్ వాసులు ర్యాలీలో పాల్గొని ప్రపంచ దేశాల మధ్య యుద్ధం సరైన మార్గం కాదు అని,ఏ సమస్యకైనా చర్చలు,దౌత్య మార్గాన్ని అనుసరించాలని శాంతి ర్యాలీలో నినాదాలు ఇచ్చారు. ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా ఉప్పల్ గాంధీ విగ్రహం నుంచి శాంతి శ్రీర్యాలీ నిర్వహించడం జరిగింది. ఉప్పల్ వాసులు సామాజిక స్పృహతో యుద్ధాల వలన సమస్యలు పరిష్కారం కావని, శాంతియుత చర్చలు సంభాషణలు,దౌత్య మార్గం ద్వారా ప్రాంతీయ సమస్యలు పరిష్కరించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ యుద్ధాల వలన ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులకు గురవ్వాల్సిన పరిస్థితి నెలకొందని,ప్రాణ నష్టం,ఆర్థిక నష్టం జరుగుతుందని పేర్కొన్నారు ముఖ్యంగా భారతీయులు పండించే పంటల ఎగుమతులు, అదేవిధంగా మనకు కావాల్సిన నిత్యవసర వస్తువుల దిగుమతులు రద్దయ్యే అవకాశం ఉందని, తద్వారా భారతీయులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గించేందుకు శాంతియుత పరిష్కారం అవసరమని అవగాహన కల్పించేందుకు ఈ శాంతి ర్యాలీ చేపట్టామని అన్నారు ఈ ర్యాలీలో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ చల్ల వీరారెడ్డి మేకల వెంకట్ రెడ్డి వెంకటయ్య గౌడ్ వాకిటి బుచ్చిరెడ్డి బజార్ జగన్నాథ్ గౌడ్ వీరేశం అంజి రెడ్డి షామీర్పేట్ యాది రెడ్డి సుధాకర్ రెడ్డి నారాయణ సంతోష్ సహకార్ జీవన్ రెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డిషామీర్పేట్ రాకేష్ రెడ్డి గోపాలకృష్ణ టి కృష్ణారావు రఘురామయ్య శివ ప్రసాద్ సప్తగిరి రెడ్డి ముజాకరి పవన్ ఉపేందర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ టిడిపి సీనియర్ నాయకులు కందికుంటీ అశోక్ కుమార్ గౌడ్ పబ్బతి శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు కల్పనా రెడ్డి పూడూరి జితేందర్ రెడ్డి అన్న బాలకృష్ణ వేముల సంతోష్ రెడ్డి సల్ల సుధీర్ రెడ్డి నర్సిరెడ్డి చింతల నరసింహారెడ్డి బంగ్లా శ్రీనివాస్ రెడ్డి పంగ రాజేష్ రెడ్డి, కాయ హనుమంతు బూత్కూరి సాయి పాపి రెడ్డి నాగుల సురేష్ జి సంతోష్ ముదిగొండ జగన్ రాఘవేంద్ర ఆగిరి సంతోష్ ముక్కు ప్రవీణ్ రెడ్డి మల్లేష్ స్కూల్ విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, ఉప్పల్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు నిన్న రాత్రి రాష్ట్ర అధికార ప్రతినిధిగా రవి కుమార్ యాదవ్ ని నియమస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి పార్టీలో ఉన్నతమైన బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్ర రావు కి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి,బండి సంజయ్ కి,చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ...మరింత రెట్టింపు ఉత్సాహంతో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు గాని హామీలపై నిరుపేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లపై 13-3-2026 శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు మండల కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుంది కావున డబల్ బెడ్ రూమ్ లకు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అక్కడికి రావాలని కోరుతూ ,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రోడ్డు ప్రధాన రోడ్డు వద్ద ముదబ్బీర్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలకు అతీతంగా పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,వ-నస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,మధు గౌడ్,నవీద్,సంజయ్,కిషోర్ కుమార్ మరియు పలువురు భారస నాయకులు,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా కవ్వంపల్లి సత్యనారాయణకు ఎమ్మెల్యే శ్రీగణేష్ శుభాకాంక్షలు

## ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



**బోయిన్ పల్లి, మార్చి 12.(ప్రజా జ్యోతి):** టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం అభినందించారు. నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో ఎస్సీ సెల్ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మరియు కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు పరీక్షప్యాడ్లు అందజేత

**ముద్దగౌని మనీష్ గౌడ్**



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ప్రాథమిక పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు త్వరలో పబ్లిక్ పరీక్షలు జరగనున్నందున గురువారం నాడు సాహెబ్ నగర్ పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎల్ బి నగర్ యువ నాయకులు ముద్దగౌని మనీష్ గౌడ్ ఎగ్జామ్స్ మెటీరియల్ అయిన ప్యాడ్లు, జామింట్రీ భాక్సులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనీష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా చక్కటి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది విద్యార్థులు మంచిగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు సామ సాయి, సంతోష్, ఆశీష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతున్నవ్యక్తికిపరామర్శ



**తలకొండపల్లి మార్చ్12 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామానికి చెందిన తాడెం నరేష్ మంగళవారం మిడ్జిల్ నుండి వెల్జాల్ వచ్చే రహదారిలో అడవి పందుల అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో తాడెం నరేష్ బైక్‌ను ఢీకొనడంతో అ దాడిలో భుజం మరియు కుడిచేతి ఫ్యాక్చర్ కావడం వల్ల మహబూబ్‌నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సంఘయపల్లి యువ నాయకులు పబ్బ సంపత్ కుమార్,రాంపూర్ గ్రామ 8వ వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్యలు గురువారం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తాడెం నరేష్‌ను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. వారికి బిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు పబ్బ సంపత్ కుమార్,రాంపూర్ గ్రామ 8వ వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య మరియు గ్రామ నాయకులు తదితరులున్నారు.

## కంటోన్మెంట్ బోర్డు సీఈఓతో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ

**రంజాన్ ఏర్పాట్లు, వేసవి నీటి సరఫరాపై అధికారులకు కీలక సూచనలు**



**బోయిన్ పల్లి, మార్చి 12.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం బోర్డు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగను జరుపుకునేలా అన్ని దర్గాలు, మజీదులు మరియు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే వీధులలో వీధి దీపాలు పూర్తిస్థాయిలో వెలిగేలా చూడాలని, డ్రైనేజీలు మరియు మ్యాన్ హోల్స్ ను శుభ్రపరచాలని తెలిపారు. అదే విధంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా పాడైపోయిన బోర్లను మరమ్మతు చేయాలని, అవసరమైన చోట కొత్త బోర్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సమక్షంలోనే తగిన ఆదేశాలు జారీ చేసి పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఈ సమావేశంలో హెల్త్ మరియు వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులు దేవేందర్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ బస్తీలో సీసీ కెమెరాల ప్రారంభం

**-ప్రమాదాలు, నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: ఎమ్మెల్యే శ్రీగణేష్**





**బోయిన్‌పల్లి, మార్చి 12.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ యాదవ్ తన సొంత నిధులతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు సమాజ భద్రతకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. దొంగతనాలు, ప్రమాదాలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దీంతో పోలీసుల పని కూడా సులభమవుతుందని పేర్కొన్నారు. ముందస్తుగా ప్రమాదాలను గుర్తించి నివారించడానికి కూడా సీసీ కెమెరాలు ఎంతో సహాయపడతాయని చెప్పారు. దాతలు ముందుకు వచ్చి సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంబేద్కర్ నగర్ బస్తీలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ఆదర్శంగా నిలిచిన సంతోష్ యాదవ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, వైష్ణవి యాదవ్, నర్సింగరావు, బాబూరావు, అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫాటైక్వాండో అకాడమీ ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** వెంకట రెడ్డి నగర్ డివిజన్, సాయి కృష్ణ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆల్ఫా టైక్వాండో అకాడమీ" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్‌లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అకాడమీని ప్రారంభించి, క్రీడల్లో రాణిస్తున్న చిన్నారులకు, విద్యార్థులకు మెమెంటోలు (రాష్ట్రఅవశ్రీసం) అందజేసి వారిని అభినందించారు. నేటి కాలంలో పిల్లలకు ముఖ్యంగా అమ్మాయిలకు టైక్వాండో వంటి యుద్ధ కళలు ఎంతో అవసరమని అరుణ్ పటేల్ పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. టైక్వాండో కేవలం ఆట మాత్రమే కాదు, అది క్రమశిక్షణను, ఏకాగ్రతను పెంచుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు సాయి కృష్ణ, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీ వాసులు పాల్గొన్నారు.




# గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ 35వ వార్షికోత్సవం...నూతన సంవత్సర వేడుకలు



**కూకట్ పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** గోస్పెల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వారి 36వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, అలాగే తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి అందిస్తున్న సహకారంతో గురువారం క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం బిషప్ ఆర్ ఏ పాల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, దినేష్‌కుమార్, శివ చౌదరి, సుజాత, వాణి, శైలజ, శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, నాయుడు, మదన్ మోహన్, ప్రశాంత్, పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**-గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి**

**- ఇంటర్మీడియట్ పరీక్ష రాయడానికి వెళుతుండగా ఘటన**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**

**రాజేంద్రనగర్, మార్చి 12 (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ పరీక్షరాయడానికి బైక్ పై వెళుతున్న ఇద్దరు ఇంటర్ విద్యార్థులను గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు ఇంటర్ విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి పాతతాండ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామానికి చెందిన విక్కీ సింగ్ (22) సూరజ్ (17) ఇద్దరు విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్ష రాయడానికి శంషాబాద్ కు గురువారం ఉదయం బైకుపై వెళ్తుండగా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి పాత తండా వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై విద్యార్థులు వెళుతున్న బైకులు గుర్తుతెలియని వాహనం ఎనకాల నుంచి బలంగా ఢీకొట్టడంతో బైక్ పై నుండి విక్కీ సింగ్, సూరజ్ ఇద్దరు విద్యార్థులు కింద పడిపోయారు. దీంతో కుర్తి తెలియని వాహనం విద్యార్థుల పై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే విక్కీ సింగ్, సూరజ్ లు మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు. బైక్ ను డికొట్టిన గుర్తు తెలియని వాహనం అక్కడ ఆపకుండా పారిపోయాడని, ఆ వాహనాన్ని గుర్తించేందుకు సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

**కొత్తగా ఎన్నికైన సర్పంచులంతా**
**గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలి**
**సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలి**
**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**
**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమం**
**ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**







**రాజేంద్రనగర్, మార్చి 12 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం లోని వర్ధమాన ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా సర్పంచులు గా ఎన్నికైన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఐడి కార్డులను, 99 రోజుల ప్రణాళిక బుక్స్ అందజేయడం జరిగింది. అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని 10 ప్రధాన అంశాలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు.

**జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ**

కొత్తగా ఎన్నికైన మీరంతా మీ సమయాన్ని వృధా చేయకుండా గ్రామాభివృద్ధికి సమయాన్ని వెచ్చించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజుల పాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్, అధికారులు నివృతి చేస్తారన్నారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

**చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ**

ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించి వారిని పథకాల అమలులో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు, మండలాల అధికారులు, సర్పంచులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో ఘన విజయం



**-విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తినివ్వాలి**
**- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి)** : శ్రీ చైతన్య స్కూల్, ఎస్‌పి నగర్ డి. ఎస్. బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో అమల్ కిరణ్ సాహూ గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌ను గెలుచుకోగా, భావికా, వరుణ్ మొదటి బహుమతిగా ట్యాబ్ లను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆయన చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్థులను ఆశీర్వదిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కీర్తి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజా, కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ సుభాషిణి, డీన్ హరికృష్ణ, ఇన్‌చార్జ్ అరవింద్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మచుకూరి సత్యనారాయణ మృతి



**బోయిన్ పల్లి, మార్చి 12.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి బృందావన్ కాలనీ నివాసి మచుకూరి సత్యనారాయణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం స్వర్గస్తులయ్యారు. ఆయన మృతిచెందిన విషయం తెలిసి స్థానికులు, స్నేహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వారి నివాసానికి వెళ్లి మచుకూరి సత్యనారాయణ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అభయాంజనేయ స్వామి హుండీ లెక్కింపు



**ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** ఎం జి ఆర్ ఐ హబ్సిగూడ మెయిన్ రోడ్డు లో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఉండే లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు హుండీ ని లెక్కించగా మొత్తం 2 లక్షల 67 వేల రూపాయలు వచ్చినట్లుగా ఆలయ ఈవో వెంకన్న తెలిపారు ఇన్స్పెక్టర్ రవీందర్ ఆలయ కమిటీ సభ్యులు అంజయ్య గుప్తా ధర్మేంద్ర నాయక్ ప్రధానార్చకులు రవీందర్ శర్మ సంతోష్ శర్మ గరిక రాజేశ్వరి వాలంటరీలో తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ ఈవో వెంకన్న మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఆలయంలో జరిగే కార్యక్రమాలకు భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు

## ఆశాల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని కూకట్ పల్లి ఎమ్మెల్యేకి వినతి



**కూకట్ పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశాల తరఫున కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశలకు ఫిక్స్ వేతనం అందించేందుకు అసెంబ్లీలో మాట్లాడాలని ఆశాలు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలపురం రాజశేఖర్ మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్ వేతనం రూ. 18000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆశాలకు హామీ ఇచ్చింది, హామీని నెరవేర్చాలని, ఆశలకు గ్రాడ్యుటీ రిటర్మెంట్ బెనిఫిట్ లు అవకాశాలు కల్పించాలని క్యాజువల్, మెడికల్ లీవ్లను మంజూరు చేయాలని ఆశల సమస్య పై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు డి అనిత, భాషమ్మ, సబియా, వినోద, సంతోష్ బాయ్, రాజేశ్వరి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



**చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):** రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి ఊరడి రాంప్రసాద్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ ఊరెళ్ల వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం అవసరమైన ప్యాడ్లు, పెన్నులు మరియు ఇతర స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు ధైర్యంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఈ సహకారం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్, కృష్ణ, ప్రకాశ్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలు అవసరం

### - సంస్కృతి స్కూల్‌లో ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో



**చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):** అగ్ని ప్రమాదాల సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి స్కూల్‌లో విద్యార్థులు, సిబ్బందికి ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని ఎలా నివారించాలి అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. అగ్నిప్రమాదాలకు కారణమయ్యే సాధారణ అంశాలు, వాటిని నివారించేందుకు పాటించాల్సిన భద్రతా సూచనలను తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిని ఎలా అదుపులోకి తేవాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా వినియోగించాలి అనే విషయాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. దీంతో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని భద్రతా చర్యల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, కానిస్టేబుళ్లు ప్రశాంత్, గోపాల్, నరసింహ, శివకుమార్ నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ. శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రేహానా పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ప్రజా సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 12(ప్రజా జ్యోతి )** నూతనంగా నియమితులైన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్ జోనల్ కమిషనర్ ఆఫీసులో కుత్బుల్లాపూర్ జోన్ లోని 24 డివిజన్లలో నెలకొన్నటువంటి సమస్యలు మరియు నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి ఈరోజు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కమిషనర్ కలిసి పలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్పందిస్తూ పలు సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జోన్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి పనులు మరియు నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని తెలిపినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ కాలనీలా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా నాయకులు మున్సిపల్ అధికారులు మరియు స్థానిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### - ఉప్పల్ హబ్సిగూడ రామాంతపూర్ ప్రాంతంలో కమిషనర్ ఎం ఎం సి విస్తృత క్షేత్రస్థాయి పర్యటన







**ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ క్రిష్ణ రెడ్డి ఉప్పల్ హబ్సిగూడ రామాంతపూర్ పరిధిలో విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ (7వ) రోజు భవన నిర్మాణ కూల్చివేతల వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. పచ్చదనం – పరిశుభ్రతఈ సందర్భంగా నగరాభివృద్ధి, పచ్చదనం పెంపు, పారిశుధ్య నిర్వహణ మరియు మౌలిక వసతుల మెరుగుదలపై జరుగుతున్న పనులను సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. హబ్సిగూడ సర్కిల్ సెంట్రల్ మీడియన్ లో పచ్చదనం అభివృద్ధిహబ్సిగూడ సర్కిల్‌లో కమిషనర్ ఫీల్డ్ సందర్శన నిర్వహించి అధికారులతో సమావేశం అయ్యారు సెంట్రల్ మీడియన్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పచ్చదనం అభివృద్ధి కార్యక్రమాలను గ్యాంగ్ వర్క్ విధానంలో వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. మీడియన్‌లో మొక్కలు నాటడం, ల్యాండ్‌స్కేపింగ్ ఆధునీకరణ పనులను ప్రాధాన్యంగా చేపట్టి నగర సౌందర్యాన్ని పెంపొందించాలని అధికారులకు సూచించారు.

**ఉప్పల్ -- పిస్తా హౌస్ సమీపంలో రోడ్డు మార్జిన్ల అభివృద్ధి**

ఉప్పల్‌లోని పిస్తా హౌస్ సమీపంలోని ఫుట్‌పాత్‌లు రోడ్డు మార్జిన్లను కమిషనర్ యూబీడీ డైరెక్టర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుట్‌పాత్ పక్కన ఉన్న ఖాళీ మట్టి ప్రదేశాలను పబ్లిక్ యూరినేషన్ చెత్త పారబోయడానికి దుర్వినియోగం చేస్తున్నట్లు గమనించారు. దీనిని నివారించేందుకు ఆ ప్రదేశాల్లో పూల మొక్కల నాటకం పచ్చదనం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ చర్యల ద్వారా ప్రాంతం శుభ్రంగా ఉండటంతో పాటు నగర సౌందర్యం కూడా మెరుగుపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

**రామంతాపూర్ చెరువు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష**

రామంతాపూర్ చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించి యూబీడీ వింగ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగాచెరువు పరిసరాల్లో మొక్కలు నాటడం ప్రారంభమైనట్లు గమనించారు లేక్‌సైడ్ పేవ్‌మెంట్ పనులు మధ్య దశలో ఉన్నట్లు అధికారులు వివరించారు. చెరువు పరిసరాల అందాన్ని పెంచేందుకు ఫౌంటెన్ల ఏర్పాటు, సందర్శకుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ సదుపాయం ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. అధికారులు చెరువు గట్టు సుమారు 350 మీటర్ల మేర రన్నింగ్ ట్రాక్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు కమిషనర్‌కు తెలియజేశారు. అదేవిధంగా గెజీబో నిర్మాణం, సైనేజీలు ప్రవేశ గేట్ల ఏర్పాటు వంటి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టిసారించాలని కూడా సూచించారు. శ్రీనివాసపురం, రామంతాపూర్ వర్షాకాల నీటి నిల్వ సమస్యపై పరిశీలన రామంతాపూర్‌లోని శ్రీనివాసపురం ప్రాంతంలో కమిషనర్ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏ ఈ )తో కలిసి ఫీల్డ్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో వర్షాకాలంలో భారీగా వరద నీరు నిల్వ ఉండటం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కమిషనర్ గమనించారు. దీనికి పరిష్కారంగా బాక్స్ డ్రైన్ల నిర్మాణాన్ని చేపట్టి వర్షపు నీరు సులభంగా డ్రైన్ లోకి పోయే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో వరదల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని కమిషనర్ తెలిపారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- హాస్పిటల్‌ను వ్యాపారంలా కాకుండా పేద ప్రజలకు సేవ చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
- శంషాబాద్‌లో లిమ్స్ న్యూరో & కార్డియో హాస్పిటల్ ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్








**రాజేంద్రనగర్, మార్చి 12 (ప్రజా జ్యోతి)** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ప్లాజా పక్కన లిమ్స్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ నూతనంగా ఏర్పాటు చేసిన లిమ్స్ న్యూరో & కార్డియో హాస్పిటల్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా ప్రారంభించారు. లిమ్స్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామరాజు ప్రముఖులకు శాలువాలతో సన్మానించి పూలబుకే అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఏర్పాట్లు, వైద్య సదుపాయాలను వారు పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ముఖ్య లక్ష్యంగా పని చేయాలని, ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం, డైరెక్టర్లు, డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ ఈ నూర్ ఈ మదీనా లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ మార్చి 12 ప్రజా జ్యోతి** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ లోని మసీద్ ఈ నూర్ ఈ మదీనా లో ముస్లిం సోదర సోదరీమణులకు బట్టల తోఫాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రాష్ట్ర మైనారిటీ నాయకులు బద్రుద్దీన్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రేమ, ఐక్యత, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అవసరమైన వారికి అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు హనీఫ్, కబ్రస్థాన్ కమిటీ అధ్యక్షులు అబ్బో భాయ్, కమిటీ సభ్యులు అల్తాఫ్, షఫీ, గౌస్, హనీఫ్, అక్తర్, బాబా, ఫరీద్, దీ=హ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోకొండ జగన్, జల్లి మోహన్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బాలు ,మైనార్టీ నాయకులు మైనారిటీ సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ఉప్పల్ మార్చి 12 ప్రజా జ్యోతి** రామంతపూర్ ప్రగతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు బొబ్బల వెంకట్ రెడ్డి తో కలిసి తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకన్న స్వామి ని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి గడ్డం రవికుమార్ తవిడబోయిన గిరిబాబు రామంతాపూర్ (కాంటెస్టెడ్ కార్పొరేటర్) ప్రత్యేక నిజరూప దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ ఏడుకొండల వెంకటేశ్వర్ల స్వామిని కోరుకోవడం జరిగింది. త్వరలో జరగబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని మొక్కుకున్నట్లు వారు వెల్లడించారు.

# ప్రజపాలన -ప్రగతి ప్రణాళికలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి





**శామీర్ పేట్, మార్చి 12,(ప్రజాజ్యోతి)** అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములు కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం శామీర్ పేట్ లోని అంతాయిపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై జిల్లాలోని అధికారులు,నూతన కౌన్సిలర్ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, వైద్యారోగ్య సేవల విస్తరణ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు చెప్పారు. వ్యవసాయశాఖ ద్వారా రైతులకు యూరియా ఎరువుల సమర్థ వినియోగంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎంసి పల్లి మున్సిపల్ ఛైర్మన్ జాం. రవి, అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి,ఆర్టీఏ మెంబెర్ భీమిడి జైపాల్ రెడ్డి, హౌసింగ్ ఎక్స్యూటివ్ రమణమూర్తి, డీఆర్డీఏ సాంబశివరావు, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంట వ్యాధి నివారణ టీకా తప్పనిసరి

## - పశువైద్యాధికారి డాక్టర్ దేవేందర్ రెడ్డి



**చేవెళ్ల మార్చి 12(ప్రజా జ్యోతి):** పశువులను గాలి కుంట వ్యాధి నుంచి రక్షించేందుకు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఆలూరు పశువైద్యాధికారి డాక్టర్ దేవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ వార్డు, మండల పరిధిలోని గొల్లగూడ గ్రామాల్లో పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ ఐటీ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది రైతులకు గాలి కుంట వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమయానికి టీకాలు వేయించడం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వెంకటయ్య, శ్రీనివాస్, సీహెచ్ శ్రీధర్ రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డ





**అల్వాల్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి)** వెంకటాపురం డివిజన్లోని జామ రెహిమా మసీద్, అంబేద్కర్ నగర్, ఖానాజీగూడ వద్ద బీఆర్ఎస్ నాయకులు హర్షద్ జైనుద్దీన్, మొహసిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేసి, ప్రత్యేక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలు, ఇమామ్లు, సదర్లు, మౌజన్లతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆధ్యాత్మికతకు ప్రతీక అని కొనియాడారు. రంజాన్ పర్వదినం సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, సహనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముస్లింల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింల సౌకర్యార్థం దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే ముస్లింలకు అందే రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులకు నజరానా అందేలా కృషి చేశామని తెలిపారు. అదేవిధంగా మొహరం పండుగ సందర్భంగా అసూర్ ఖానా (పీర్ల కొట్టం) లబ్ధిదారులకు మొదటిసారిగా పారితోషికం అందేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నెమురి శ్రీధర్ రెడ్డి, సురేష్, ముత్యాలు, సంపత్, రాజు, తాజుద్దీన్, వీరేష్, సదానందం, శరణగిరి, కన్నా, జావేద్, సాయి పాల్గొన్నారు.

# నిరుపేదల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్ళు

## --మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్

## -మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, మార్చి 12,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ ఉద్దెమర్రి, కొల్తూరు, కేశవరం వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జమాల్పూర్ మమత, వెంకగల్ల కృష్ణా, ఏలూరు లక్ష్మీ గార్ల ఇందిరమ్మ ఇండ్లను మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సొంతింటి నిర్మాణం అనేది ప్రతి పేదవాడి కల అని వారి కలలను సాకారం చేయడానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దోసకాయల లతా వెంకటేష్, పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి,రాజీగల్ల లతాభూపాల్ , బొమ్మలపల్లి మల్లేష్, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి శ్రీవాణి వైద్యానాథ్,మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, విష్ణు గౌడ్, గుర్రం బసవరెడ్డి,మహేష్, వెంకటేష్ గురవయ్య, బాలకృష్ణ నర్సారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, తుంకి వెంకటేశం, ఏటావళి లక్ష్మణ్ , మహంకాళి బ్రహ్మం, మంత్రాల బాలనర సింహ మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి,సీనియర్ నాయకులు అనంతరెడ్డి,తిరుపతి రెడ్డి, ఆంజనేయులు బాలకృష్ణ, సుధాకర్, రమేష్,మహేష్,సురేష్ నర్సింగ్,సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, ఆంజనేయులు, పాండు, పొట్టిగారి వెంకట్ రెడ్డి,ఎటావళి బిక్షపతి కొమురయ్య, వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కవ్వంపల్లి సత్యనారాయణ

## - శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

**కూకట్ పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా పదవి స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ చదువులో రాజకీయాల్లో రాణించి అకుంఠిత దీక్షతో ఈ స్థాయికి వచ్చారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన మార్గం, అందరూ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, దేశంలో నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, దేశ ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, దళిత ఎమ్మెల్యేలు, మాజీ ఎస్సి విభాగం అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం అన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమని విజయవంతం చేశారు.



# అల్వాల్‌లో కల్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## -23 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ మార్చ్12 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన 23 మంది లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. పేద ప్రజలకు మరింత లాభం చేకూరేలా ప్రభుత్వం వెంటనే తులం బంగారం హామీని అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు, డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, డిల్లి పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకన్న, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, సంపత్ యాదవ్, శరణగిరి, భాస్కర్ రెడ్డి, అరవింద్, అరుణ్, పవన్, రేవంత్ రెడ్డి, శ్యామ్, మహేష్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి ప్రదాత" బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ధన్యవాదాలు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 12(ప్రజా జ్యోతి )** 132 – జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పూర్తిస్థాయి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీలోని జీహెచ్ఎంసీ పార్క్ పరిరక్షించడంతో పాటుగా భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టేలా అధికారులను ఆదేశించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని అన్ని డివిజన్ల లో కోట్లాది రూపాయల నిధులతో గత 12 ఏళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కార్యదర్శి కృష్ణ గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సర్వేశ్వరరావు, జగదీశ్వర రావు, గడ్డం మల్లేష్, రమేష్, వెంకట్ రెడ్డి, బసంత్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శ్రీధర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశములో

## - గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా




**శేరిలింగంపల్లి,మార్చ్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం (ఫేర్వెల్ పార్టీ ) కి ముఖ్య అతిథిగా పాల్గొని రానున్న పదవ తరగతి బోర్డ్ ఎగ్జామ్స్ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పాడ్ ,జియోమెట్రీ బాక్స్ , పెన్ , పెన్సిల్, స్కేల్ కిట్ లను అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులూ గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ శ్రద్ధగా రాసి మంచి మార్కులతో పాస్ అవ్వాలని ఉన్నత చదువులు చదవాలని విద్యార్థులకు ఆయన తెలిపా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,నరహరి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్ళు

## -మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ -మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, మార్చి 12,(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ ఉద్దెమర్రి, కొల్తూరు, కేశవరం వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జమాల్పూర్ మమత, వెంకగల్ల కృష్ణా, ఏలూరు లక్ష్మీ గార్ల ఇందిరమ్మ ఇండ్లను మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సొంతింటి నిర్మాణం అనేది ప్రతి పేదవాడి కల అని వారి కలలను సాకారం చేయడానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దోసకాయల లతా వెంకటేష్,పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి,రాజీగళ్ల లతాభూపాల్ , బొమ్మలపల్లి మల్లేష్, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి శ్రీవాణి వైద్యానాథ్,మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, విష్ణు గౌడ్, గుర్రం బసవరెడ్డి,మహేష్, వెంకటేష్ గురవయ్య, బాలకృష్ణ నర్సారెడ్డి మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, తుంకి వెంకటేశం, ఏటావళి లక్ష్మణ్ , మహంకాళి బ్రహ్మం, మంత్రాల బాలనరసింహ మాజీ సర్పంచ్ శిల్పా యాదగిరి,సీనియర్ నాయకులు అనంతరెడ్డి,తిరుపతి రెడ్డి, ఆంజనేయులు బాలకృష్ణ, సుధాకర్, రమేష్,మహేష్,సురేష్ నర్సింగ్,సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, ఆంజనేయులు, పాండు, పొట్టిగారి వెంకట్ రెడ్డి,ఎటావళి బిక్షపతి కొమురయ్య, వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్వాల్‌లో రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యేకు వినతిపత్రాలు



**అల్వాల్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి)** ఆల్వాల్ ప్రాంతంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో నష్టపరిహారం పెంపు మరియు రోడ్డు వెడల్పు తగ్గించాలని కోరుతూ ఆల్వాల్ జేఏసీ ఇంచార్జి డా. సుధాకర్ పాలకుర్తి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి వినతిపత్రాలు అందజేశారు. రోడ్డు విస్తరణను 150 అడుగులకు పరిమితం చేయాలని, అలాగే ప్రభావితమవుతున్న వారికి నష్టపరిహారాన్ని మూడు రెట్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది హాజరయ్యారు. వీరిలో ఆల్వాల్ రైతు బజార్‌కు చెందిన 100 మంది దుకాణదారులు, ఆల్వాల్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు, జి. వి. రెడ్డి కాలనీకి చెందిన 30 మంది వ-యోవృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సుధాకర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపరిహారం విషయంలో మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టరేట్ సిబ్బంది ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కోర్టులో రిట్ పిటిషన్ కొనసాగుతున్నప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ సురానా, సుబ్బారెడ్డి, వసంతలక్ష్మి, అరుణశ్రీ, శ్రీనివాస్, తరుణ్, సత్య కాంప్లెక్స్ ప్రతినిధులు, గణేష్ టెంపుల్ రాజేష్ గౌడ్ పాల్గొన్నారు. జేఏసీ చైర్మన్ సతీష్ గుప్త, శుభశ్రీ గార్డెన్ శ్రీధర్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల సమస్యలను సుమారు గంట సేపు వినిపించి, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




# కష్టంతో కాదు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి



## -కౌన్సిలర్ మ్యాడబోయిన మౌనిక శివ వీర ప్రసాద్

**శామీర్ పేట్, మార్చి 12,(ప్రజాజ్యోతి)** కష్టంతో కాదు ఇష్టంతో చదివి విద్యార్థుల జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మ్యాడబోయిన మౌనిక శివ వీర ప్రసాద్ అన్నారు. గురువారం పొన్నాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, జామెట్రీ బాక్సు , పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 10వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు కష్టపడి చదివి జీవితంలో ఏదైనా సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యాన్ని సాధించేలా ముందుకెళ్లాలని ఆమె తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నయని, గురువులు బోధించి నటువంటి విద్యను ఒక క్రమ పద్ధతిలో నేర్చుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ కొల్లాస్ రాజు, పాఠశాల చైర్మన్ అజయ్ లక్ష్మి,నాయకులు సతీష్‌రెడ్డి, పిట్టల



రమేష్, శివశంకర్, తలారి కృష్ణ, మ్యాడబోయిన పాపయ్య, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా 'ఈద్ కా తోఫా' పంపిణీ -
# - హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ముస్లిం కుటుంబాలకు సహాయం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 12(ప్రజా జ్యోతి)** రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్‌లోని మసీద్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, మహమ్మద్ నబి , వాసు, మెడ శ్రీను, రమేష్, నారాయణ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, రఫియా బేగం, బికాంషా, సురేందర్ రెడ్డి, అరవింద్, రవీందర్, తులసి దాస్, ఆది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఏ. వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా కార్యక్రమంలో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి):** పవిత్రమైన రంజాన్ మాసం మనకు సహనం,సహకారం,దాతృత్వం,మానవతా విలువలను నేర్పించే మహత్తరమైన కాలం అని,ఈ పవిత్ర సమయంలో అవసరమైన వారికి సహాయం చేయడం మన సమాజం యొక్క గొప్ప సంప్రదాయం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ బస్తీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించే రంజాన్ తోఫా కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసంపనిచేసిందని,గురువారం రంజాన్ తోఫా పంపిణీ చేయడం ద్వారా పేద,మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు చిన్న సహాయం అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి,ప్రతి ఇంటిలో ఆనందం నిండాలి అన్నదే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి లక్ష్యం అని,ముఖ్యంగా రంజాన్ వంటి పవిత్ర సమయంలో ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం పార్టీ తరపున సహాయ సహకారాలు అందిస్తున్నాం అని అన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి,సంతోషం మరియు సుభిక్షం తీసుకురావాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.

# 10 ఏళ్ల నిరీక్షణకు ముగింపు -
# - రైల్ నగర్ కాలనీలో రూ.28 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

## - మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్ మార్చ్12 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం అకింపేట్ సమీపంలోని రైల్ నగర్ కాలనీ సబ్ లేన్స్‌లో రూ. 28 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. మల్కాజ్‌గిరి ఇన్‌చార్జ్ శ్రీ మైనంపల్లి హన్మంతరావు గారి ఆశీస్సులు, మద్దతుతో ఈ పనులను చేపట్టడం జరిగింది. కాలనీ నివాసితులు మరియు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు రోడ్డు సదుపాయం కోసం చేసిన వినతులను పరిగణనలోకి తీసుకుని ఈ అభివృద్ధి పనులు ప్రారంభించారని నిర్వాహకులు తెలిపారు. ఈ సీసీ రోడ్డు పనులు పూర్తయిన తర్వాత కాలనీ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా ఈ కాలనీలో అభివృద్ధి పనుల కోసం ఎవరూ పెద్దగా స్పందించలేదని, అయితే శ్రీ మైనంపల్లి హన్మంతరావు గారి సహకారం మరియు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ గారి చొరవతో కాలనీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు మరియు స్థానికులు ఆశోక్, ప్రసాంత్ కుమార్, ఏకే సింగ్, రామ్ ప్రసాద్, తపన్, అలెగ్జాండర్, ఫణిగ్రాహి, మొహమ్మద్ హుస్సేన్, నాగులు, మూర్తి, రాంబాబు యాదవ్, రాజేష్, నిర్మల, అమీర్ ఖాన్, మదన గోపాల్, కె. శ్రీనివాస్, సుధా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, లడ్డూ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నవీన్ యాదవ్, ప్రసాద్, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, స్వామి, దేవ, కొండల్ రెడ్డి, నరేష్, సందీప్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ గారి పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.



# శ్రీ సీతారామ స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన తుంగతుర్తి రవి



**ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలోని సాయి ప్రియ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ స్వామి (శివాలయం ఢ రామాలయం) దేవాలయ నిర్మాణ పనుల కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి విరాళాన్ని అందచేశారు. గురువారం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసారు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ. 1,00,116/- (లక్షా నూట పదహారు రూపాయలు) అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ"దైవ చింతన సమాజంలో శాంతిని, ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది. సాయిప్రియనగర్ ప్రాంత భక్తుల చిరకాల వాంఛ అయిన ఈ ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్ వి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది," అని పేర్కొన్నారు. తమ పిలుపు మేరకు స్పందించి, ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు దేవస్థాన కమిటీ సభ్యులు తుంగతుర్తి రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ నూతన సీఐ మల్లికార్జున రెడ్డిని సన్మానించిన భాకారం సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్, మార్చ్ 12 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున రెడ్డిని భాకారం జాగీర్ గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు స్థానిక నాయకులు కలిసి సీఐను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... మొయినాబాద్ మండలంలో శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నూతన సీఐ మల్లికార్జున రెడ్డి నాయకత్వంలో మొయినాబాద్ ప్రాంతంలో ప్రజలకు భద్రత మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖకు ఎప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. నూతన సీఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.... ప్రజల సహకారం ఉంటేనే శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించగలమన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, నాయకులు గజానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** అన్నపూర్ణ కాలనీలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరైన 30 లక్షల రూపాయల పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లో వెస్లీ స్కూల్ కు వెళ్లే రోడ్డు కూడా ఉందని ఇది అవగానే ఆ రోడ్డు కూడా వేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ విట్టల్ యాదవ్ మధుబాబు సోమయ్య అలీ భాష వసంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎంఆర్పీఎస్ నాయకులు



**బషీరాబాద్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మర్పల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ, జిల్లా, మండల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని గృహ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కే మల్లికార్జున్ మాదిగ, మాజీ జిల్లా అధ్యక్షుడు మెట్లి ఆశన్న, ఎమ్మార్పీఎ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప మాదిగ, జిల్లా కార్యదర్శి ఆర్ అంజి, ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్, బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొనిగిరి నరసింహులు, బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శంకరప్ప, యలల్ మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు భీమప్ప, బషీరాబాద్ మండల ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు శ్రీశైలం, ఎమ్మెస్ ఎఫ్ తాండూర్ మండల్ కన్వీనర్ వెంకట్, దశరథ, నర్సింలు రాజు ఎంఆర్పీఎస్ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్పంచ్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు


### మందిపాల్ సర్పంచ్ నాగరాజ్ యాదవ్ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన చౌడాపూర్ మండల నాయకులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 12 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ గ్రామ స్థానిక సర్పంచ్ వారి వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో చౌడాపూర్ మండల నాయకులు మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన చౌడాపూర్ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో విఠలాపూర్ సర్పంచ్ పండుగ చెన్నయ్య,మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్,చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్,యాదవ సంఘం నాయకులు కటారి జంగయ్య,గురుకుంట సత్యం,భోగిని బాలరాజ్,కటారి శంకరయ్య,బాల్ రాజు గౌడ్,పత్రిక మిత్రులు కళ్యాణ్,విజయ్,కుమార్,నషీర్,మందిపాల్ వార్డ్,బంగరంపల్లి శివ,చందు,యువ నాయకులు కృష్ణయ్య,మారుతి,సంటి చందు,వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో టెంకాయలు లడ్డు ప్రసాదము పులిహోర వేలం

**యాలాల (మార్చి 21):** ప్రజా జ్యోతి యాలాల్ మండలంలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవా లయంలో బ్రహ్మోత్సవాల (జాత౯ర) సందర్భంగా టెంకాయలు లడ్డు ప్రసా దం (పులిహోర) వేలం తేదీ సోవ ంవా రం 16-03-2026 నిర్వస్తున్నట్లు ఆలయ మేంజర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడ ు తూ.... ఈ నెల ఏప్రిల్ 27 శ్రీరా మనవమి జాతరకు టెంకాయ లు ప్రసాదం పులిహోర వేలం అమ్ముకొనుటకు ముందుగానే డిపాజిట్ చేయాలి అన్నారు.



# తాండూరులో ఎండు గంజాయి స్వాధీనం

### -ఇద్దరు వ్యక్తుల అరెస్టు రేమండ్ తరలింపు
### -వివరాలు వెల్లడించిన తాండూరు ఎక్సైజ్ సీఐ రాణి



**తాండూరు మార్చ్ 12 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలో 1.2 కిలోల ఎండు గంజాయిని వికారాబాద్ డీటీఎఫ్ బృందం మార్చ్ 11 పట్టణంలోని బసవన్న కట్ట దగ్గర ఓ ఇంట్లో దాడులు నిర్వహించగా 1.2 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తాండూర్ ఎక్సైజ్ శాఖ సిఐ రాణి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం ప్రకారం వికారాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ జిల్లా డిపిఈవో విజయ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ ( ఏ ఈ ఎస్ ) శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో డిటిఎఫ్ బృందం తనిఖీలు నిర్వహించగా 1.2 కిలోల ఎండు గంజాయి, నేరస్తులు ఉపయోగించేఒక స్ప్లెండర్ ప్లస్ బైక్ నెంబర్ ఏపీ 09 ఎటి 5467 గల ద్విచక్ర వాహనము, అలాగే ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు నేరస్తులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఏ1 నేరస్తుడు సలీం పాషా 55 సంవత్సరాలు, ఏ2 నేరస్తుడిగా నవీన్ కుమార్ వయస్సు 23 సంవత్సరాల నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఎక్సైజ్ శాఖ అధికారులు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. అదేవిధంగా ఎవరైనా నిషేధిత గంజాయితోపాటు, మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లుగాని నిలువ ఉంచినట్లు కాని గుర్తించిన ఎక్సైజ్ శాఖ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ఇదివరకే ఉన్నత శక అధికారుల ఆదేశాల మేరకు ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ దాడుల లో డీటీఎఫ్ అధికారులు బి.ప్రేమ్ కుమార్ రెడ్డి, హనుమంతు, కుమార్, రవికిరణ్ లు పాల్గొన్నారు.

# నారాయణపూర్, మంతటి గ్రామాలకు లింక్ రోడ్డు నిర్మాణం

### -రెండు గ్రామాల ప్రజల కళా సాకారం
### -రూ 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు
### -ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పిన గ్రామ సర్పంచ్ అమృతమ్మ





**తాండూరు మార్చ్ 12 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం నారాయణపూర్ గ్రామం నుండి మంతటి వెళ్లే లింకు రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించడం కోసం ప్రభుత్వం రెండు కోట్ల 50 లక్షల నిధులను మంజూరు చేసింది. దీంతో నారాయణపూర్ గ్రామ సర్పంచ్ అమృతమ్మ, గురువారం రోజు కొనసాగుతున్న లింకు రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చినాడని గుర్తు చేశారు. ఇది ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్నా ఈ లింకు రోడ్డు నిర్మాణంతో రెండు గ్రామాల మధ్య దూరం కూడా తగ్గిపోతుంది అని చెప్పారు. అత్యవసర సమయంలో తాండూర్ కు రావాలన్న 20 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణంతో తాంద్రకు చేరుకోవడానికి కేవలం ఎనిమిది నుండి తొమ్మిది కిలోమీటర్ల దూరం మాత్రమే అవుతుందని చెప్పారు. రెండు గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధుల విన్నపాన్ని అమలు చేసిన నాయకుడు మనోహర్ రెడ్డి అని చెప్పారు. రెండు గ్రామాల మధ్య నిర్మిస్తున్న రోడ్డు ఎంతో మంది ప్రజలకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రాజు,ప్రభాకర్,సురేష్,మంతటి, అనంత్ రెడ్డి, శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

### -కటారి జంగయ్య యాదవ సంఘం నాయకుని జన్మదినం సందర్భంగా చౌడాపూర్ మరియు కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 12 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో,కొత్తపల్లి గిరిజన ఆశ్రమం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కటారి జంగయ్య జన్మదినం సందర్భంగా యాదవ సంఘం నాయకులు చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి తన జన్మదినం సందర్భంగా తన వంతు సహాయంగా విద్యార్థులు చక్కటి పూల బాటను పెంచుకొని ఉన్నతమైన స్థానాలను సాధించాలని లక్ష్యంతో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన గమ్యస్థానాలను చేరుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామచందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల సమస్కారంతో చదువుకొని కన్న తల్లిదండ్రులకు మరియు పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు మంచి ఉత్తీర్ణత శాతం పాఠశాలకు తీసుకురావాలని విద్యార్థులను కొనియాడారు. మదిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ పదో తరగతి విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి మంచి గ్రేడ్ మార్కులతో పాస్ కావాలని జిల్లా టాపర్లుగా మన గ్రామం ముందుకెళ్లాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్,చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్,పాఠశాల చైర్మన్ సంటి యాదమ్మ,డిప్యూటీ సర్పంచ్ మనుష నవీన్,వార్డ్ నెంబర్లు మల్లయ్య,చందు,సాయికుమార్,విజయ్ కుమార్,నర్సింలు,కుమార్,భోగిని బాలరాజ్,మాజీ స్కూల్ చైర్మన్ కుండల కృష్ణయ్య,శ్రీను,బాలరాజు, కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప,కొత్తపల్లి ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,కొత్తపల్లి గ్రామ యువ నాయకులు జంబు ల రాఘవేందర్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య,చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఉప ధ్యక్షులు పెంటల చెన్నయ్య, కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడ్ల మన్యం,పత్రికా మిత్రులు జోగు శ్రీనివాస్,జంబల శ్రీను,జంబుల నర్సింహులు,కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పొలం బాట పట్టిన వ్యవసాయ అధికారులు

**-నాణ్యమైన విత్తనాలతోనే మంచి దిగుబడి**

**-బెల్కటూరు రైతు వేదిక భవనంలో అవగాహన సదస్సు**

**-నకిలీ విత్తనాలతో నష్టపోతారు**

**-తాండూర్ వ్యవసాయ శాఖ ఇంచార్జి ఎడిఏ**




**తాండూరు మార్చ్ 12 ప్రజా జ్యోతి :-** తాండూరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తాండూర్ వ్యవసాయ శాఖ అధికారులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా తాండూర్ వ్యవసాయ శాఖ ఏడిఏ కొమరయ్య మాట్లాడుతూ ప్రస్తుతం యాసంగి సీజన్ ప్రారంభంలో భాగంగా తాండూర్ మండలంలోని బెల్కటూర్, ఎల్మకన్న,సంగెమ్ కలాన్ గ్రామాలలోనీ రైతులకి జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్) పథకాల కింద సాగు చేసిన రైతులకు శనగ, జొన్న, తెల్ల కుసుమ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. దీంతో గురువారం రోజు పంట పొలాలను సందర్శించడం కోసం రైతుల పంట పొలాలకు వెళ్ళామని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేసిన విత్తనాలతో పంటలు ఈ మేరకు వచ్చాయో అనే దానిపై డెమో ప్లాట్ల ను సందర్శించి క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో వ్యవసాయంపై అనుభవం ఉన్న రైతులు వారి యొక్క అనుభవాలను మిగతా రైతులతో పంచుకున్నారని చెప్పారు. అదే విధంగా రైతులకి ఆత్మ పథకం కింద కెపాసిటీ బిల్డింగ్, రికగ్నిషన్ ఆఫ్ ప్రైర్ లెర్నింగ్ (ఆర్ పి ఎల్ )ప్రోగ్రామ్ లు నిర్వహించి రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎ ఈ ఓ లు శ్రీనివాస్ , శ్రావణ్ కుమార్, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రతినిధి రాజవర్ధన్ (రిసోర్స్ పర్సన్), రైతులు, యువకులు పాల్గొన్నారు.

# మహావీర్ మెడికల్ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- హాజరైన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**







**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా షీటీమ్స్ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ మెడికల్ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా, మునిసిపల్ చైర్మన్ గడ్డం అనన్య గౌరవ అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉన్నత స్థాయిలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులపై షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతున్నాయని చెప్పారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే డయల్-100 లేదా షీ టీమ్స్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులపై జరిగే వేధింపులను సహించబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు నాయక్, డీఈఓ రేణుకా దేవి, డీఎంహెచ్ఓ స్వర్ణలత, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ సరోజ, మహావీర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాస్కర్ రాజు, షీ టీమ్ సిబ్బంది, వైద్య విద్యార్థినులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# 13 వ వార్డు లో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

**- ఓటర్లు ధృవీకరణ పత్రాలతో సహకరించాలి :**

**కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ**

**పరిగి, మార్చి 12 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ వికారాబాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ ధ్రువీకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని 13 వార్డులలో ఓటర్లు తమ ధ్రువీకరణ పత్రాలతో బీఎల్ఓలను సంప్రదించవచ్చని లేదా బీఎల్ఓలు ఇంటింటికి వచ్చి నమోదు ప్రక్రియ చేపట్టినప్పుడు అవసరమైన పత్రాలను అందజేసి సహకరించాలని 13వ వార్డు కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ ఎస్ఐఆర్ 2002 సంవత్సరపు ఓటర్ జాబితాలో ఉన్న పేరు వివరాలు, అలాగే 2005 ఎస్ఎస్ఆర్ ఓటర్ లిస్ట్ నంబర్లను సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తమ వద్ద సిద్ధంగా ఉంచుకుని అధికారులు అడిగినప్పుడు చూపించాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ సక్రమంగా పూర్తి కావడానికి ప్రతి ఓటరు సహకరించాలని ఆయన కోరారు.

# ఉచిత గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగించుకోవాలి

**- పశు వైద్యాధికారిణి డాక్టర్ గీత**



**మోమిన్ పేట్. మార్చి 12 ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచిత ఇచ్చేగాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ గీత అన్నారు. గురువారం మోమిన్పేట మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి ఎన్కెపల్లి గ్రామాల్లో 110 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధులను నివారించేందుకు, గాలికుంటు నివారణ టీకాలను పశువులకు వేయడం జరుగుతుందన్నారు ఆయా గ్రామాల్లో పశువులు ఉన్న రైతులు తమ తమ పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేయించుకొని పశువులను కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సురేందర్, శివ కుమార్, మండల పశువైద్య సిబ్బంది, మరియు పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగన్వాడి సేవలు మరువలేనివి

**-అల్లాపూర్ ఉప సర్పంచ్ కురువ శ్రీనివాస్**



**తాండూరు మార్చ్ 12 ప్రజా జ్యోతి :-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలకు చిన్నపిల్లలకు స్థానిక అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న సేవలు మరువలేనివని తాండూరు మండలం అల్లపూర్ గ్రామ ఉపసర్పంచ్ కురువ శ్రీనివాస్ గుర్తు చేశారు. స్థానిక అంగన్వాడీ టీచర్లు నర్సమ్మ, ఎల్లమ్మ లు ఎంతోమంది చిన్న పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిత్యం సేవలు అందిస్తున్నారని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించిన సరుకులు,గుడ్ల వాడకంతో మంచి ఆరోగ్యంతో పాటు చిన్నపిల్లల ఎదుగుదల బాలింతలకు మంచి పోషకాహారం లభిస్తుందన్నారు. నిత్యం చిన్నపిల్లలు బాలింతలు,గర్భిణీల మధ్య ఉండి సేవలు అందించడం అదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో. ఆశ కార్యకర్త పలువురు బాలింతలు గర్భిణీ స్త్రీలు, కిషోర్ బాలికలు ఉన్నారు.

# లైసెన్స్డ్ సర్వేయర్ల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తుతాం

**- కేటీఆర్**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 2012(ప్రజా జ్యోతి):** లైసెన్స్డ్ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో వికార్‌బాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన లైసెన్స్డ్ సర్వేయర్లు కేటిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో సర్వేయర్లు వినతిపత్రాన్ని కేటిఆర్ కు సమర్పించారు. సమస్యలను శ్రద్ధగా విన్న కేటిఆర్, వాటిని అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బిసి కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, వికార్‌బాద్ బిఅర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్‌తో పాటు జిల్లాకు చెందిన లైసెన్స్డ్ సర్వేయర్లు పాల్గొన్నారు.